తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
ఆదివారం
14 ఏప్రిల్ 2024
పేజీలు : 08



## ఉద్యమాల గడ్డ
# దుబ్బాక



- పార్లమెంటు ఎన్నికల్లో దుబ్బాక సత్తా చాటాలి
- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి
- మాయ మాటల రఘునందన్‌కు బుద్ధి చెప్పాలి
- 100 రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

దౌల్తాబాద్ ఏప్రిల్ 13 (జనం సాక్షి)

ఉద్యమాల గడ్డ దుబ్బాకలో మెదక్ ఎంపీ అభ్యర్థి పి వెంకట్రామరెడ్డికి ఘన విజయం అందిద్దామని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. దుబ్బాక అంటే మొదటి నుండి ఉద్యమ నాయకులు కేసీఆర్, హరీశ్ రావు ల అడుగులో అడుగై ముందుకు సాగడం జరిగిందన్నారు. సిద్దిపేట జిల్లాలోనే కేసీఆర్, హరీశ్ రావులు ప్రాతినిధ్యం వహిస్తున్నారని, మెదక్ ఉప ఎన్నికలు మనకు అత్యంత ప్రతిష్టాత్మకమన్నారు. 5లో..

## ఆశీర్వదించండి
# అండగా ఉంటా..!



- కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి
- జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం
- వంశీచంద్ రెడ్డి గెలుపుకై కార్యకర్తలు సన్నిద్ధం కావాలి
- ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి,కుంభం శివకుమార్ రెడ్డి

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):

మహబూబ్నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్రెడ్డి లక్ష్యంగా శనివారం నారాయణపేట జిల్లా కేంద్రంలో నారాయణపేట మండలం పట్టణ కార్యకర్తల సమావేశాన్ని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెంపర్ణికా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తల అభిప్రాయం మేరకే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నన్ను ఎంపీ అభ్యర్థిగా ఎన్నిక చేసిందని గెలిపించే బాధ్యత మీదే అన్నారు. నేను ఏ పదవిలో ఉన్న మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి మీ కష్టాల్లో పాలు పంచుకుంటాను అన్నారు. రాష్ట్రంలో మన ప్రజా ప్రభుత్వం ఉన్నదని, కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు 3లో..

# వైన్స్ యాజమాన్యం దాష్టీకం..!

### పంట పొలాల్లో సీస పెంకులు పడుతున్నాయి అని ప్రశ్నిస్తే..ఇష్టం వచ్చినట్టు కొట్టిన వైనం

### పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవట్లేదని బాధితుడి ఆవేదన

కొల్చారం ఏప్రిల్ 13 (జనం సాక్షి)

పంట పొలాలలో మద్యం సీస పెంకులు పడుతున్నాయి. పంట పొలంలో సీసా పెంకులు పడితే పంటలు ఎలా సాగు చేసుకోవాలి కూలీలకు పెంకులు దిగితే ఎవరు బాధ్యత వహిస్తారు అంటూ వైన్స్ యజమానిని ప్రశ్నిస్తే ప్రశ్నించిన వ్యక్తిని ఇష్ట రీతిగా వైన్స్ యాజమాన్యం చితకబాదిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి చౌరస్తా వైన్స్ సమీపంలో గ్రామానికి చెందిన రైతు పాతూరి రాజేందర్ గౌడ్‌కు పోతంశెట్టిపల్లి వైన్స్‌కు సమీపంలో సుమారు ఎకరం వ్యవసాయ భూమి ఉంది. 3లో..

## వెన్నుపోటు రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్
# డీకే అరుణ

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శిస్తే కాంగ్రెస్ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరు
- డిసిసి అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి



మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు, రైతుల ఆదాయం రెట్టింపు, నల్లధనం వెలికితీత, ప్రతి ఒక్కరి అకౌంట్లో 15 లక్షలు, 2022 నాటికి దేశంలో నిరుపేదలందరికీ ఇండ్లు ఇస్తామన్న బీజేపీ హామీలు ఏమయ్యాయని డిసిసి అధ్యక్షులు దేవరకద్ర ఎమ్మెల్యే జీ మధుసూదన్ రెడ్డి డీకే అరుణను ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికలను ప్రచారంలో భాగంగా దేవరకద్ర నియోజకవర్గంలోని చిన్న చితకుంట ,దేవరకద్ర కౌకుంట్ల మండలాల కాంగ్రెస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం చిన్నచతకుంట మండల కేంద్రంల కేంద్రంలో శనివారం జరిగింది. ఈ సమావేశానికి మహబూబ్ నగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చెల్లా వంశీచందర్ రెడ్డి , మహబూబ్ నగర్ జడ్పీ చైర్మన్ వర్మ సుధాకర్ రెడ్డి టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శిస్తే కాంగ్రెస్ కార్యకర్తలు తిరగబడతారంటూ డీకే అరుణ ను ఆయన హెచ్చరించారు. మహబూబ్ నగర్ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని, రోజురోజుకు ప్రజల్లో బిజెపి గ్రాఫ్ పడిపోతుండడంతో, వరుస పెట్టి బిజెపి నాయకులు 3లో..

### నూతన విద్యా జ్యోతి పాఠశాల ప్రారంభించిన
## మిల్లీ నారాయణ ఉపాధ్యాయులు

కృష్ణ. ఏప్రిల్ 13 (జనం సాక్షి)



మండలం గుడెబల్లూర్ గ్రామ చత్రపతి శివాజీ మహారాజ్ చౌరస్తా జాతీయ రహదారి పక్కన ఇంగ్లీష్ మీడియం నర్సరీ నుండి 5వ తరగతి వరకు చిన్నారులకు నూతన విద్యా జ్యోతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల మిల్లీ నారాయణ ఉపాధ్యాయులు ప్రారంభించారు. మండలంలోని చుట్టూ ఉన్న గ్రామ ంలో చిన్నారులకు చదువుకోవాలని తల్లి,తండ్రుల, పేరు, ప్రతిష్టలు కీర్తి పొందాలని ఉన్నత శిఖరాలకు చక్కగా చదువు కోవాలని పాఠశాల ఏర్పాటు చేయడమైనది అని అన్నారు. మిల్లీ నారాయణ ఉపాధ్యాయులు గత 25 సంవత్సరాలు నుండి ఉపాధ్యాయులుగా ఉద్యోగం చేస్తూ మహారాష్ట్రంలోని 15 సంవత్సరాల నుండి మన తెలంగాణలో ఎంఎంఎస్ పాఠశాలలో లిటిల్ ఏంజెల్స్‌లో పది సంవత్సరాలు పాటు ప్రైవేటు ఉపాధ్యాయులుగా పనిచేశారు. అన్ని విధాలుగా అనుభవం కలిగి ఉన్న సీనియర్ ఉపాధ్యాయులు. నాణ్యత విద్య కోసం డిజిటల్ క్లాస్ కూడా ప్రారంభిస్తామని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిజెపి నేత జలంధర్ రెడ్డి

మక్తల్, ఏప్రిల్13 (జనంసాక్షి)

మక్తల్ నియోజకవర్గానికి చెందిన బిజెపి నాయకులు మాదిరెడ్డి జలంధర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు.



గురువారం రోజు రాత్రి బిజెపి ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. శనివారం మాజీ ఎంపీ ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డిల ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి నివాసంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు కాంగ్రెస్ కండువా కప్పి ముఖ్యమంత్రి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ముఖ్యమంత్రి సూచించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన మాదిరెడ్డి జలంధర్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో మక్తల్ అసెంబ్లీ స్థానానికి బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి మూడవ స్థానంలో నిలిచారు .ఆయన ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు.

## ఎన్‌పిఎల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన శ్రీరంగాపూర్ మండల అధ్యక్షులు

శ్రీరంగాపూర్ ఏప్రిల్ 13 (జనం సాక్షి)

శ్రీరంగాపూర్ మండల పరిధిలోని నాగసానిపల్లి గ్రామంలో నాగసానిపల్లి క్రికెట్ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్‌ను టాస్ వేసి శ్రీరంగాపూర్ మండల అధ్యక్షులు రాముడు యాదవ్ నిర్వహించారు. శ్రీరంగాపూర్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు



కంబాల పూర్ ఎంపిటిసి స్వామి, ఏఐసీసీ స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి 15000.రూపాయలు ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ ఈశ్వరయ్య ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు భీమన్న గ్రామ అధ్యక్షులు శ్రీనివాసులు, సింగిల్ విండో డైరెక్టర్ శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ సాగర్. మండల ఎస్సీ సెల్ రంజిత్ కుమార్, జె రాముడు, ప్రవీణ్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీల పితామహుడు బందేశ్వరి ప్రసాద్ మండల్ వర్ధంతి

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):



అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంలో సిటిజన్ క్లబ్‌లో ఆదివారం బీసీల రిజర్వేషన్ పితామహుడు బిందేశ్వరి ప్రసాద్ మండల్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా కన్వీనర్ తిరుపతి యాదవ్ కో కన్వీనర్ కౌన్సిలర్ గోపాల్ యాదవ్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం వారు మాట్లాడుతూ..మండల్ కమిషన్ నివేదిక వచ్చి 42 సంవత్సరాలైనా అందులో ఒకటి నామమాత్రంగా అమలుపరచి 39 సిఫారసులను అమలు చేయడం లేదన్నారు. దీనిపై బీసీ మేధావులు ఆలోచన చేయాలన్నారు బీసీలు అంబేద్కర్ మరియు మండల్ గారి ని రెండు కండ్లుగా భావించి వారు ఈ వర్గాల అభివృద్ధి కోసం సూచించిన హక్కులను సాధించడం కోసం ఉద్యమించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కులగనన్న వెంటనే చేపట్టి ఈ వర్గాలకు న్యాయం చేయాలన్నారు .ప్రభుత్వం ప్రకటించిన కార్పోరేషన్లకు జనాభా దామాషా నిధులు కేటాయించాలని తద్వారా ఈ వర్గాల అభివృద్ధి చెందుతాయి అన్నారు.బీసీలు ముఖ్యంగా రాజకీయంగా ఆర్థికంగా వెనకబాటుకు విద్య ప్రధాన కారణమని అన్నారు. రానున్న రోజుల్లో బిపి మండల్ ఆశయ సాధన కోసం అందరూ బీసీ వర్గాలను కలుపుకొని పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ సీనియర్ నాయకులు శాసనమల్ల బాలప్ప యాదవ్, చిన్నయ్య యాదవ్, కొత్తకోట వెంకటేష్ యాదవ్, మొగులప్ప యాదవ్, నియోజకవర్గ కన్వీనర్ ఉషన్న యాదవ్, అడ్వకేట్ నర్సింలు యాదవ్, యువజన విభాగం నాయకులు అంజయ్య యాదవ్, మల్లేష్ యాదవ్, రాము యాదవ్, నరసింహ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని కాపాడాలని వామపక్ష నాయకులు పిలుపు

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):

భారత రాజ్యాంగాన్ని కాపాడాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టీ సాగర్ సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు కిష్టారెడ్డి, పిలుపునిచ్చారు. శనివారం వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంలో మెట్రో ఫంక్షన్ హాల్‌లో జరిగిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. దేశ సంపదను పారిశ్రామిక వేతలకు అప్పజెప్పు దేశప్రజలపై భారాలు మోపుతున్న బీజేపీకి ఈ పార్లమెంటు ఎన్నికల్లో తగు గుణపాఠం చెప్పాలన్నారు.మతోన్మాద విధానాలతో దేశ ప్రజలను చీల్చడం విద్యతో కాషాయకరణ హృదయాలను కలుషితం చేయడం బీజేపీ చేస్తున్న దుశ్చర్యను విమర్శించారు. యూనివర్సిటీలో ఇప్పటికే జ్యోతిష్య శాస్త్రాన్ని ప్రవేశపెట్టారన్నారు. శాస్త్రీయ విధానాలకు బద్ధ వ్యతిరేకిగా ఉన్న బిజెపిని ఓడించడమే ధ్యేయంగా పనిచేయాలని కార్యకర్తకు పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకట్రామిరెడ్డి, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి బి రాము మాట్లాడారు. కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపి దాని మిత్ర పక్షాలను ఓడించాలని అన్నారు.ఈ సదస్సుకు సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా జిల్లా నాయకులు కాశీనాథ్ ,సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాల్‌రాం అధ్యక్షత వహించారు.ఈ సదస్సులో సిపిఎం జిల్లా నాయకులు గోపాల్ అంజిలయ్య గౌడ్, సిపిఎంఎల్ ప్రజా పంథా జిల్లా నాయకులు సలీం తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం



జిల్లా నాయకులు బాలప్ప శివకుమార్, కాశప్ప దస్తప్ప ప్రజానాట్య మండలి కళాకారులు హనుమంతు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు చుక్క గోవిందు, వడ్డే సత్తెప్ప తదితరులు పాల్గొన్నారు

# టిటిడి ఉపన్యాసకురాలు నీరజకు ఘన సన్మానం

మఖ్తల్ ఏప్రిల్ 13 (జనం సాక్షి)

ఊట్కూర్ మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో బుధవారం నుండి ప్రారంభమైన శ్రీమద్రామాయణ సప్తాహ ప్రవచనములలో భాగంగా మూడవరోజు శుక్రవారం రాత్రి శ్రీ రామాయణం- సీతా చరిత్రను తిరుమల తిరుపతి దేవస్థానం ఉపన్యాసకురాలు నీరజ చక్కగా వివరించారు. ప్రతి స్త్రీ కూడా భర్త కష్ట, సుఖాలలో పాలుపంచుకొని సీతను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. దుష్టున్ని కూడా గడ్డిపరకతో సమానంగా చూసిన అగ్నిపునీత,పతివ్రత అజోనిజ,సీతాదేవి అని కొనియాడారు. తన భర్తే సర్వస్వంగా భావించిన మాతృమూర్తి సీతాదేవి అని



తెలిపారు. శివ ధనస్సును కూడా అవలీలగా ఎత్తి చూపిన మహా సాధ్విక సీత అని రామాయణంలో సీతాదేవి చరిత్ర అమోఘమైనదని తెలిపారు. అనంతరం శ్రీ పడమటి ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ మె%శీ%బర్ మహేష్ గౌడ్, అరుణ దంపతుల ఆధ్వర్యంలో ఆమెను పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా రామాయణ, మహాభారతం, ఇతిహాసాలను చదివి పుణికి పుచ్చుకొని భావి తరాలకు అందించాలని కోరారు. రెండవసారి మా బిజ్వార్ గ్రామానికి అవకాశం ఇచ్చిన ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఉత్తర పల్లి రామాచారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామాంజనేయులు, నాగిరెడ్డి, వెంకప్ప గౌడ్, సుధాకర్ రెడ్డి, కృష్ణయ్య, దరిమిది నరసింహులు, మాణిక్యమ్మ, పొర్ల దత్తప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ద్వారా భద్రాద్రి రాముడి అక్షింతల పార్సిల్ సర్వీస్

మఖ్తల్ ఏప్రిల్ 13 (జనంసాక్షి)

ఈనెల 17న శ్రీరామ నవమి సందర్భంగా భద్రాద్రి రాముడి ఆలయంలో నిర్వహించే సీతారాముల కళ్యాణోత్సవం సందర్భంగా భక్తులకు కల్యాణోత్సవ తలంబ్రాలను ఆర్టీసీ కార్గో పార్సిల్ సర్వీస్ ద్వారా అందచేయనున్నట్లు నారాయణపేట ఆర్టీసీ డిఎం లక్ష్మి సుధ, మక్తల్ బస్టాండ్ పాయింటు ఇంచార్జి ప్రభాకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కల్యాణోత్సవం సందర్భంగా వినియోగించే తలంబ్రాలను భక్తులకు ఆర్టీసీ ఆధ్వర్యంలో నేరుగా ఇంటి వద్దకే అందించనున్నట్లు వారు తెలిపారు.



ఆసక్తి కలిగిన భక్తులు ఈనెల 16వ తేదీ లోపు మక్తల్ బస్టాండ్ వద్ద రూ.150 చెల్లించి తమ పేర్లను నమోదు చేయించుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 7382827884 లో సంప్రదించాలన్నారు.

## డాఫోడిల్స్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో ఘనంగా పాఠశాల దినోత్సవ వేడుకలు

వీపనగండ్ల ఏప్రిల్ 13(జనం సాక్షి)

వీపనగండ్ల మండల కేంద్రంలోని డాఫోడిల్స్ ఆంగ్ల మాధ్యమం పాఠశాలలో పాఠశాల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.రాముడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యార్థులతో ఆటపాటలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యా నిర్మాణంలో భాగంగా నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల మేధస్సు కి ఎంతో ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మి, కళ్యాణి, రాజేశ్వరి ,మానుంబి పార్వతి, మౌనిక, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ జలదీక్షలతో ఉన్న జలాలు ఆవిరి

## కాంగ్రెస్ పార్టీ గద్వాల పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్

గద్వాల నడిగడ్డ, మార్చి 13 (జనం సాక్షి)

జల దీక్షల్లో పాల్గొనేందుకు సిద్ధమైన ఎమ్మెల్యే అసలు కరువుకు కారణం ఎవరో తెలిసే మాట్లాడుతున్నారా...? వర్షా కాలంలో ఉన్న ప్రభుత్వం ఎవరిదని గద్వాల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారము ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ నాయకులపై ధ్వజమెత్తారు. వాన దేవుడు కూడ చివరికి మీ మీద మీ బిఆర్ఎస్ పార్టీ అవినీతి అక్రమాలను చుడాలేక కోపంతో వర్షాలు రాకుండ చేశాడన్నారు. సాగు నీరు, త్రాగునీరు గురించి



మాట్లాడే ముందు జురాలలో 2 టిఎంసి నీళ్లను ఎందుకు తరలించిండ్రో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. కేవలం మీరు చేసే సూఫ్ టాఫ్ లకు నడిగడ్డ ప్రజల సాగు, త్రాగు నీటి ఎద్దడి కారణం మీరు కదా అని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశ్నించారు. నీటి ఎద్దడిని గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం ముందుచూపుగా జిల్లాకు 1.89 కోట్ల రూపాయలను గద్వాల జిల్లా ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇబ్బందులకు గురి కాకుండా 1.89 కోట్లు తాగునీటి కోసం జోగులాంబ గద్వాల జిల్లాకు కేటాయించిందని, చిత్తశుద్ధి గల ప్రభుత్వం,యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకొని పనులు మొదలుపెట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ లత్తిపురం వెంకట్రామిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు భాస్కర్ యాదవ్, తుమ్మల నర్సింహులు యాదవ్, డిటిడిసి నర్సింహులు, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ పెద్దొడ్డి రామకృష్ణ, ధరూర్ కుర్వ శ్రీనివాసులు,గుడ్డెందొడ్డి నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# వెన్నుపోటు రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ డీకే అరుణ

మొదటి పేజీ తరువాయి..

రాజీనామాలు చేస్తున్నారని, సర్వేలలో బిజెపి ఓడిపోతుందని తేలడంతో డీకే అరుణ స్థాయి మరిచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై విమర్శలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పదేళ్లలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, దేవున్ని అడ్డం పెట్టుకొని నీచ రాజకీయాలకు బీజేపీ పాల్పడుతుందని, బిజెపి నీచ రాజకీయాలను తిప్పి కొట్టాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. గత పదేళ్లు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉండి విద్యార్థులకు, నిరుద్యోగులకు, రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మళ్లీ ఏం మోహం పెట్టుకుని బిజెపి ఓట్లు అడుగుతుందని ప్రశ్నించారు, ముఖ్యంగా డీకే అరుణ రామరాజ్యం కోసం బిజెపికి ఓటెయ్యాలి అనడం ఆమె దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. గత పదేళ్ల కేంద్రంలో ఉన్నది రామరాజ్యం కాదా ? రాక్షస రాజ్యమా అంటూ జియంఆర్ ప్రశ్నించారు . ఎమ్మెల్యేగా, మంత్రిగా రాజకీయ భిక్ష పెట్టిన కాంగ్రెస్ పార్టీని డీకే అరుణ విమర్శించడం అంటే తిన్నింటి వాసాలు లెక్కబెట్టడం అంటే ఇదేనేమో అన్నారు. ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో మక్తల్ అసెంబ్లీ స్థానంలో సొంత పార్టీ బీజేపీ అభ్యర్థికి వెన్నుపోటు పొడిచి తన తమ్ముడు బీఆర్ఎస్ అభ్యర్థి చిట్టెం రామ్మోహన్ రెడ్డి గెలుపునకు డీకే అరుణ మద్దతు ఇచ్చారని, గద్వాలలో బీజేపీ పార్టీ అభ్యర్థి వాల్మీకి బోయ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి కి వెన్నుపోటు పొడిచి తన మేనల్లుడు బిఆర్ఎస్ అభ్యర్థి కృష్ణ మోహన్ రెడ్డి కి డీకే అరుణ మద్దతు ఇచ్చారని ఆరోపించారు. విలువలు లేని వ్యక్తి డీకే అరుణ అంటూ ఆమెపై చల్లా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ ఎన్నికల్లో డీకే అరుణకు గుణపాఠం చెప్పి ఎన్నికలు అంటే భయపడేలా ప్రజలు తీర్పు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేటి నుంచి బిజెపి ఇంటింటి ప్రచారం

## బిజెపి పట్టణ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

నారాయణపేట పట్టణంలో ఈ నెల 14 నుంచి మూడు రోజుల పాటు బిజెపి పార్లమెంట్ ఎన్నికల ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నట్లు బిజెపి పట్టణ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య ఒక ప్రకటనలో



తెలిపారు. ముచ్చటగా మూడోసారి దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ నీ చేసేందుకు ప్రతి ఒక్కరూ కలిసి రావాలని అన్నారు.ఈ ప్రచారంలో జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటారని తెలిపారు. ప్రచారంలో ప్రతి కార్యకర్త పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# విజయవంతంగా మెగా ఉచితవైద్య శిబిరం

బిజినేపల్లి ఏప్రిల్ 13 (జనం సాక్షి)

సందడి కిష్టమ్మ-రాఘవరెడ్డి మెమోరిట్రస్టు.హైద్రాబాద్ యశోదా హాస్పిటల్స్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం శనివారం నాడు మండలంలోనివట్టెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విజయవంతంగా నిర్వహించారు. ఉదయం 8గంటలకే ప్రారంభమైన ఈ శిబిరంలో వట్టెంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వివిధ వ్యాధులకు సంబంధించిన ప్రత్యేక వైద్య నిపుణులతో చికిత్స తీసుకున్నారు. గుండె, ఎముకలు,గర్భాశయ, స్త్రీ, పిల్లల, గ్యాస్ట్రిక్, తదితర వైద్యనిపుణులు పర్యవేక్షణలో ఉచితంగా ఈసీజీ, టుడి ఇకో, ఎముకల పరీక్ష, అల్బామిన్ తదితర పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్య శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ట్రస్టు నిర్వాహకులు సందడి ప్రతాప్ రెడ్డి సోదరులు, సందడి దేవేందర్ రెడ్డిలు కిష్టమ్మ-రాఘవ రెడ్డి దంపతుల చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా సందడి ప్రతాప్ రెడ్డి ప్రసంగిస్తూ గత దశాబ్ద కాలంగా విద్య, వైద్య, సామాజిక సేవా కార్యక్రమాలతో ట్రస్టు నిస్వార్థ సేవ చేస్తుందని,



వట్టెమ్ అభివృద్ధిలో తమ వంతు సహకారాన్ని ఎల్లప్పుడూ అందిస్తామని అన్నారు.అనంతరం యశోదా హాస్పిటల్స్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్, వైద్య శిబిరం సమన్వయకర్త శ్రీధర్ లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజల ముంగిటనే తమ సేవలు ఉచితంగా అందజేస్తామని అన్నారు. అనంతరం మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి, హెడ్మాస్టర్ తిరుపతయ్య మాట్లాడుతూ ట్రస్టు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సందడి నరేందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, జక్ పాల్ రెడ్డి, భాస్కరా చారి,ఎంపీటీసీ తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి అండగా ఉంటా

మొదటి పేజీ తరువాయి..

చేసుకొని రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ నారాయణపేట జిల్లా నుండి ఎమ్మెల్యే చిట్టెంపర్ణికా రెడ్డికి రెండింతలు మెజార్టీ ఇవ్వడం కొరకు కార్యకర్తలు సన్నిద్ధమన్నారు. దాంట్లో ఎలాంటి అతిశయం కార్యకర్తలు అందరూ గ్రామాల్లో ఒక సైనికుల పనిచేసి ఇటు రాష్ట్రంలో అటు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ఉంటే ప్రతి పని కూడా ప్రతి పథకం కూడా అమలవుతుందని అన్నారు. ప్రతి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ కుమార్ రెడ్డి, మండల మరియు పట్టణ అధ్యక్షులు శివారెడ్డి,ఎండి సలీం,నాయకులు కోట్ల రవీందర్ రెడ్డి, బండి వేణుగోపాల్, ఎండి గౌస్, మహేష్, సరిత సతీష్ గౌడ్, గాజుల శివకుమార్, బోయ శరణప్ప, కోనంగేరి హనుమంతు, కోట్ల జగన్మోహన్ రెడ్డి, మనోహర్ ప్రసాద్ గౌడ్, సరాఫ్ నాగరాజ్ డాక్టర్ సాయిబాబు, లిక్కీ రఘుబాబు, వెంకు గౌడ్, మహమూద్ ఖురేషి,యూసుఫ్ తాజ్,తోపాటు మండల, పట్టణ నాయకులు పాల్గొన్నారు.



# భగవద్గీత పుస్తకాల పంపిణీ

మక్తల్ ఏప్రిల్ 13 (జనంసాక్షి)

సర్వ మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో ఇస్కాన్ ఆధ్వర్యంలో భగవద్గీత పుస్తకాల పంపిణి చేశారు. భగవద్గీత ను ఎలా చదవాలి చదవడం వల్ల ఏమి లాభాలు పొందుతారు అనే అంశంపై వివరించారు. లంకాల గ్రామానికి చెందిన ఇస్కాన్ రామకృష్ణ భగవద్గీత పుస్తకాలను ఉచితంగా పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ సేవా సమితి మహబూబ్ నగర్ రాజమల్లేష్, టీటీడీ కార్యనిర్వాహన అధికారి రామాచారి, టీటీడీ ధర్మచారి శ్రీరాములు, కృష్ణయ్య, బ్రహ్మయ్య, చెన్నయ్య, సంజన్న, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయంలో అన్నదానం



మల్దకల్ ఏప్రిల్ 13 (జనం సాక్షి)

ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం వాల్మీకి పూజారులు అర్చకులు స్వామివారికి అభిషేకాలు అర్చనలు మంగళహారతులు నిర్వహించారు.మల్దకల్ గ్రామానికి చెందిన సుంకరి బసవరాజప్ప అనే భక్తుడు దేవాలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన సత్రంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా దేవాలయ వ్యవస్థాపక వంశీయులు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు, కార్య నిర్వహణ అధికారి సత్యచంద్రారెడ్డి, అర్చకులు రవి, మధుసూదనాచారి పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర రావు, అశోక్, రంగనాథ్ పద్మారెడ్డి, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

మక్తల్ ఏప్రిల్ 13 (జనం సాక్షి)

మక్తల్ పట్టణంలోని అక్షర ఉన్నత పాఠశాలలో శనివారం రోజున ప్రీ ప్రైమరీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. విద్యార్థులందరూ ఈ విద్యా సంవత్సరంలో నేర్చుకున్న వివిధ విషయాలపై నైపుణ్యాలను ప్రదర్శించారు. అనంతరం చక్కటి ప్రదర్శన వారికి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రాఘవేందర్ రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ భాస్కర్, ప్రిన్సిపల్ రమేష్, పిఈటి జగదీష్, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





# వైన్స్ యాజమాన్యం దాష్టీకం

తన పొలంలో మద్యం తాగే వ్యక్తులు కూర్చుని ప్రతిరోజు మద్యం సేవిస్తున్నారని మద్యం సేవించిన తర్వాత సీసలు పగలగొడుతుండడంతో సీసా పెంకులు దిగడంతో కూలీలు గాయాల పాలవుతున్నారు. తన పొలంలో కూర్చొని మద్యం తాగకుండా చూడాలని ప్రశ్నించాడు. దీంతో వైన్స్ భాగస్వాములు మహంకాళి సంతోష్, పోతంశెట్టి పలికి చెందిన దయాకర్లు తనని ఇష్టారితిగా చితక భాదారని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ విషయం పై కొల్చారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా తమ పరిధిలోకి రాదంటూ కొల్చారం పోలీసులు తిప్పి పంపారు. ఈ విషయం జిల్లా స్థాయి అధికారులకు కొల్చారం తహసీల్దార్ కు ఫిర్యాదు చేసిన పట్టించుకోవట్లేదు అని ఆవేదన వ్యక్తం చేశాడు. వైన్స్ యజమాన్యం ప్రతినెల ఎక్సైజ్ పోలీస్ అధికారులకు పెద్ద ఎత్తున ముడుపులు చెల్లిస్తూ ఉండడంతో పోలీసులు ఎవరు పట్టించుకోవడంలేదని ఇలా ఉన్నత అధికారులు జోక్యం చేసుకొని తనకు న్యాయం చేయాలని వైన్స్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి అని బాధితులు కోరుతున్నాను.



## సంగారెడ్డి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ యూత్ ఆత్మీయ సమ్మేళనం

**సదాశివపేట ఏప్రిల్ 13 జనం సాక్షి :**
సంగారెడ్డి లో నిర్వహించే సంగారెడ్డి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ యూత్ ఆత్మీయ సమ్మేళనానికి భారీ బైక్ ర్యాలీతో బయలుదేరి వెళ్లిన సదాశివపేట బిఆర్ఎస్ పార్టీ యువత నాయకులు. మెదక్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సంగారెడ్డిలో నిర్వహించే సంగారెడ్డి నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ యువత ఆత్మీయ సమ్మేళనానికి సదాశివపేట పట్టణ యువ నాయకులు కొత్తగొల్ల సోమశేఖర్, పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఖామీల్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీతో సంగారెడ్డికి బయలుదేరి వెళ్లారు.

## సీఈఐఆర్ టెక్నాలజీతో ఫోన్ స్వాధీనం అప్పగింత

**చేర్యాల ఏప్రిల్ 13 (జనం సాక్షి):**
పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను సీఈఐఆర్ టెక్నాలజీతో స్వాధీనం చేసుకుని తిరిగి బాధితునికి అప్పగించినట్లు చేర్యాల ఎస్ఐ దామోదర్ తెలిపారు. ఎస్ఐ దామోదర్ తెలిపిన వివరాల ప్రకారం.. చేర్యాల పట్టణానికి చెందిన ఎండీ. ముజహిద్ తన పోకో ఎం 5 మొబైల్ ఫోనును జనవరి 9న పోగొట్టుకున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన సిఈఐఆర్ అనే వెబ్సైట్లో ఫోన్ ఐఎంఈఐ నెంబర్‌ను ఎంటర్ చేసి, బ్లాక్ చేశారు. వెంటనే ఫోన్ దొరికిన వ్యక్తి దానిలో సిమ్ కార్డు వేసుకోవడంతో ఈ వెబ్సైట్ ద్వారా అతని వివరాలతో కూడిన సమాచారం చేర్యాల పోలీసులకు చేరింది. వెంటనే సమాచారం అందుకున్న పోలీసులు ఫోన్ దొరికిన వ్యక్తి నుంచి ఫోన్‌ను స్వాధీనం చేసుకుని పోగొట్టుకున్న వ్యక్తికి అందజేశారు.

# పేద ప్రజల పక్షాన నిలబడేది సీపీఐ మాత్రమే

**సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్**

**కమ్యూనిస్టు పార్టీలో పలువురి చేరికలు**

చేర్యాల ఏప్రిల్ 13 (జనం సాక్షి) :
పేద ప్రజల పక్షాన నిలబడి పోరాడేది సీపీఐ పార్టీ మాత్రమేనని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ అన్నారు. శనివారం చేర్యాల మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కొమురవెల్లి, మద్దూరు మండలాలకు చెందిన పలువురు భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐలో చేరగా వారికి జిల్లా కార్యవర్గ సభ్యుడు అశోక్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ 1925



డిసెంబర్ 26న ఆవిర్భవించిన పార్టీ నాడు తెలంగాణ రైతంగ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించి దున్నేవాడికే భూమి దక్కాలని 10 లక్షల ఎకరాల భూమి పేదలకు పంచి 4500 మంది కమ్యూనిస్టులు రక్త తర్పణం చేసిన ఘనమైన చరిత్ర సిపిఐకే ఉందన్నారు. సాయుధ పోరాటం, స్వతంత్ర ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమాలలో కీలక భూమిక పోషించి పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తూ పేద ప్రజల పక్షాన ఉండేది సీపీఐ మాత్రమే అని అన్నారు. సీపీఐలో చేరిన వారిలో పుల్లూరి మంజుల, తుప్పతి రాజు, తుప్పతి చిన్న రాజు, రమేష్, కృష్ణ, బాల రాజు, అనిల్ చేరారు. వారికి అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, డివిజన్ నాయకుడు జంగిలి యాదగిరి, మండల కమిటీ సభ్యులు కత్తుల భాస్కర్ రెడ్డి, అందె బాబు, జింకల బాలమల్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరికల జోష్

**నవీన్ గుప్తా ఆధ్వర్యంలో రాజిరెడ్డి సమక్షంలో చేరికలు**

**శివ్వంపేట ఏప్రిల్ 13 (జనం సాక్షి):**
ఈ సార్వత్రిక ఎన్నికల్లో మెదక్ పార్లమెంట్ సీటును కైవసం చేసుకోవాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఆదిశగా పావులు కదుపుతుంది. అందులో భాగంగానే పార్టీని క్షేత్రస్థాయిలో బలమైన రాజకీయ శక్తిగా తీర్చిదిద్దేందుకు ఆ పార్టీ ఇతర పార్టీల నుంచి పెద్దఎత్తున చేరికలను ప్రోత్సహిస్తుంది. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసిన, టిఆర్ఎస్ అధిష్టానం సరైన గుర్తింపు ఇవ్వకపోవడంతో అలకతో, ఆక్రోషంతో గులాబీ కిందిస్థాయి శ్రేణులను గుర్తిస్తూ, కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు, శివంపేట మాజీ సర్పంచ్ నవీన్ గుప్తా శివంపేట మండలం వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని బలమైన రాజకీయ శక్తిగా తయారు చేయడం కోసం చేరికలను ప్రోత్సహిస్తున్నారు. నవీన్ గుప్తా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ ఇంచార్జ్ రాజిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు జోరుగా జరుగుతున్నాయి. శనివారం బీఆర్ఎస్ నాయకులు, మండల పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ దావుద్, మండల వికలాంగుల సంఘం అధ్యక్షులు బాసంపల్లి స్వామిగౌడ్, కమలయ్యగారి రాములు, కంటాల నాగయ్య గుప్తా, లస్కర్ పాండు, అనిల్‌లు అదేవిధంగా చిన్నగొట్టిముక్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మైనార్టీ నాయకుడు



ఎత్తేశం అతని బృందం 20 మందితో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. అలాగే మండల పరిధిలోని శభాష్ పల్లి గ్రామానికి చెందిన అయ్యగారి యాదగిరి అతని 25 మంది అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరినారు. వీరందరినీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి, రాష్ట్ర నాయకులు చింతల కరుణాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తాలు పార్టీ కండువాలు కప్పి సాదరంగా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి, బడుగు బలహీన వర్గాల బిడ్డ నీలం మధును గెలుపు కోసం ప్రతి నాయకుడు, కార్యకర్త చిత్తశుద్ధితో కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# ఘనంగా టీఎస్ యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

**చేర్యాల ఏప్రిల్ 13 (జనం సాక్షి) :**
తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని శనివారం చేర్యాల మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో పతాకాన్ని సీనియర్ నాయకులు చేర్యాల మండల అధ్యక్షులు కరెడ్ల రాజిరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కొడిపల్లి ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ.. ప్రాంతాలు, యాజమాన్యాలు, క్యాడర్లు, కులాలు, మతాల అంతరాలను అధిగమించి రాష్ట్రంలోని ఉపాధ్యాయులందరికీ ఒకే సంఘం ఉండాలనే ఆశయంతో చారిత్రక అవసరంగా ఏర్పడ్డ సంఘం టీఎస్ యుటిఎఫ్ అని, హక్కులు బాధ్యతలు ఉద్యమ నేత్రాలుగా అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ



లక్ష్యాలతో తెలంగాణ రాష్ట్రంలో దశాబ్ద కాలంగా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కొరకు రాజీలేని వైఖరితో పోరాటాలు చేసి ఎన్నో సమస్యలకు పరిష్కార మార్గం చూపిన సంఘం టిఎస్ యుటిఎఫ్ అని అన్నారు. చేర్యాల మండల అధ్యక్షులు కరెడ్ల రాజిరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ, ఉపాధ్యాయుల సంక్షేమం, సామాజిక అభ్యున్నతి లక్ష్యంగా నిరంతరం ఆందోళన, పోరాటాలతో ఐక్య ఉద్యమాల నిర్మాణం, నిర్వహణలో క్రియాశీలకం గా ఉండి ప్రగతి పథంలో పురోగమిస్తున్న టీఎస్ యుటిఎఫ్ లో చేరి సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమ ంలో చేర్యాల మండల ప్రధాన కార్యదర్శి మేర్గోజు మల్లేశం, మద్దూరు మండల ప్రధాన కార్యదర్శి పిల్లి రాజు, కొమురవెల్లి మండల బాధ్యులు చింతల కనకయ్య, ఎస్ చంద్రయ్య, దూల్మిట్ట మండల బాధ్యులు టి.నర్సింహులు మరియు వివిధ మండలాల నాయకులు పి.హన్మారెడ్డి, మోహిజో ద్దిన్, పుట్ట మల్లికార్జున్, జి.రజిత, కొంగరి ప్రసాద్, కాటం శ్రీనివాస్, పాక చంద్రమౌళి, విశ్రాంత ఉపాధ్యాయులు పుట్ట యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



## టేక్మాల్ పట్టణ అధ్యక్షుడిగా దొడ్ల నాగరాజు

**టేక్మాల్ ఏప్రిల్ 13 (జనం సాక్షి)**
టేక్మాల్ బిజెపి పట్టణ అధ్యక్షుడిగా దొడ్డ నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరికి మండల పార్టీ అధ్యక్షులు నవీన్ గుప్తా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కుమ్మరి సిద్ధిరాములు ఉపాధ్యక్షులు వడ్డె రాములు,జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లుపేట రాజు, కోశాధికారి దుర్గాప్రసాద్, గిరిజన మోర్చా అధ్యక్షులు సేనాపతి, యువ మోర్చా అధ్యక్షులు పవన్ కుమార్, సుదర్శన్ రెడ్డి,రాములు, తదితరులు పాల్గొన్నారు.

## కాల్లకల్ చెక్ పోస్ట్ వద్ద 2.65 లక్షలు పట్టివేత



**తూప్రాన్ ఏప్రిల్ 13(జనం సాక్షి):**
మండల పరిధిలోని కళ్ళకాల్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద శనివారం నిర్వహించిన తనిఖీల్లో వేరు వేరు వ్యక్తుల నుండి 2,65,000 స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ కరుణాకర్ రెడ్డి తెలిపారు. మల్లాపూర్ నుండి కుచారం వెళ్తున్న సాగర్ సూర్య వంశీ నుంచి ఒక లక్ష,హైదరాశకోట్ నుంచి కామారెడ్డి వెళ్తున్న హరినాథ్ చారి నుండి ఒక లక్ష,ఉప్పల్ నుంచి కల్లకల్ వెళ్తున్న బిష్ణబ్ జానా నుంచి 65,000 పట్టుకున్నమని అన్నారు. ఎటువంటి ఆధారాలు లేకపోవడంతో సీజ్ చేసి ఎన్నికల అధికారి కార్యాలయానికి నగదు పంపి రశీదులు ఇచ్చామని అన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యా

**డి.అంజయ్య మండల విద్యాధికారి**

**సదాశివపేట ఏప్రిల్ 13 జనం సాక్షి :**
సదాశివపేట పట్టణంలోని ప్రభుత్వ రవీంద్ర మోడల్ ప్రాథమిక పాఠశాల, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల కోహీర్ బెస్ పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. ప్రభుత్వ రవీంద్ర మోడల్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉత్తమ బోధన అందిస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా బోధిస్తున్నారని మండల విద్యాధికారి డి.అంజయ్య తెలిపారు. విద్యార్థులకు చదవడం, వ్రాయడం, గణితం పరిశీలించడం జరిగింది. ప్రధానోపాధ్యాయురాలు కీర్తన, ఉపాధ్యాయులకు అభినందనలు, పేద విద్యార్థులకు ఉత్తమమైన విద్యను అందిస్తున్నారన్నారు. ఈనెల 15 నుంచి ఎస్.ఎ-2 పరీక్షలు ప్రారంభమవుతున్నాయి, విద్యార్థులను పరీక్షలు వ్రాయడానికి సిద్ధం చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఖదీర్,కీర్తన, సిఆర్పి రాజేశ్వర్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఉద్యమాల గడ్డ దుబ్బాక

**మొదటి పేజీ తరువాయి..**

ఇప్పటికే కాంగ్రెస్ అభ్యర్థికి ఆదరణ కరువైందని, బీజేపీ అభ్యర్థి కి ఆపార్టీ వాళ్లే ఓట్లు వేసే పరిస్థితి లేదన్నారు. మాయ మాటలు చెప్పే రఘునందన్ ను రెండు సార్లు చిత్తు చిత్తుగా ఓడించడం జరిగిందన్నారు. బూటకపు హామీలు చెప్పి అధికారంలోకి వొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు.యువత కు అండగా ఉంటామన్నరు.

**ప్రభాకర్ రెడ్డితో కలిసి జోడెడ్లలా పనిచేస్తాం**

**మెదక్ ఎంపీ అభ్యర్థి పి వెంకట్రామరెడ్డి.**

ఎడ్లు బండి ఇస్తామని, నిరుద్యోగ భృతి ఇస్తామని డోఖా చెయ్యలేదని, గెలిచిన నెల రోజుల్లో 100 కోట్ల తో ట్రస్టు ఏర్పాటు చేసి అండగా ఉంటానని మెదక్ ఎంపీ అభ్యర్థి, మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ పి వెంకట్రామరెడ్డి హామీ ఇచ్చారు. దుబ్బాక గడ్డ అంటే ఉద్యమాల గడ్డ అని, ఇక్కడ నరనరాన తెలంగాణ రక్తం ఉరుకలెత్తుతుందన్నారు. ఆశీర్వదిస్తే దుబ్బాక ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి తో కలిసి దుబ్బాక అభివృద్ధి కి జోడెడ్లలా పనిచేస్తానన్నారు.సిద్దిపేట, గజ్వేల్ తరహాలో దుబ్బాకను అభివృద్ధి లో ధీటుగా మలుస్తామన్నారు. రెండు మార్లు ఎంపీ గా, ఒక సారి ఎమ్మెల్యే గా ప్రభాకర్ రెడ్డికి ఘన విజయం అందించిన దుబ్బాక ఓటర్లు తనకు సైతం ఆశీస్సులు అందించాలన్నారు. ఏడున్నర ఏళ్ళు జాయింట్ కలెక్టర్, కలెక్టర్ గా మీలో ఒకడిగా పనిచేశానని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు, నాటి ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ల సహకారం తో దేశం లోనే సిద్దిపేట జిల్లాను టాప్ 10 లో నిలపడం జరిగిందన్నారు. ట్రస్టు ద్వారా దుబ్బాక యువతకు కోచింగ్, వృత్తి నైపుణ్య శిక్షణ అందించి జాబ్ మేళా ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి నిలువ నీడనవుతానన్నారు. ఒక ఉద్యోగిగా కుటుంబానికి ఉద్యోగ అవసరం ఎలా ఉంటుందో తెలుసన్నారు.నియోజకవర్గానికి ఒక ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసి పార్టీ శ్రేణులకు, నిరుపేదలకు కేవలం ఒక్క రూపాయితో సేవలు అందిస్తామన్నారు. .ఇంటింటికి ఒక కేసీఆర్ లా పనిచేసి ఘన విజయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ రెడ్కో చైర్మన్ వై సతీష్ రెడ్డి సీనియర్ నాయకులు మనోహర రావు, రొట్టె రాజమౌళి పంతులు, ఆత్మ కమిటీ చైర్మన్ నమిలే భాస్కరా చారి, కత్తి కార్తీక, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సయ్యద్ రహీముద్దీన్, బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి శేఖర్ గౌడ్, బిఆర్ఎస్వి దుబ్బాక నియోజకవర్గ అధ్యక్షులు సురేష్ గౌడ్, యూత్ నాయకులు మహేష్ రెడ్డి, ఖలీల్, రాజేందర్, నియోజకవర్గంలోని జెడ్పిటిసిలు, ఎంపీపీలు, మాజీ సర్పంచులు, ఎంపిటీసీలు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# రఘునందన్ రావుపై విమర్శలు చేస్తే సహించేది లేదు



## బీజేపీ మండల అధ్యక్షుడు భూపాల్ రెడ్డి

**దౌల్తాబాద్ ఏప్రిల్ 13(జనం సాక్షి)**

దుబ్బాక మాజీ ఎమ్మెల్యే మెదక్ పార్లమెంటు అభ్యర్థి మాదవనేని రఘునందన్ రావుపై విమర్శలు చేస్తే సహించేది లేదని బిజెపి మండల అధ్యక్షుడు సర్వుగారి భూపాల్ రెడ్డి అన్నారు. దౌల్తాబాద్ మండల కేంద్రంలో మాజీ మంత్రి హరీష్ రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి,కత్తి కార్తీక గౌడ్ చేసిన వ్యాఖ్యల పై తీవ్రంగా మండిపడ్డారు.పదేండ్ల పాలనలో కేసీఆర్ ఇచ్చిన హామీలు ఎన్ని నెరవేర్చారని ప్రశ్నించారు.తెలంగాణ రాకముందే రఘునందన్ రావు ఆర్థికంగా స్థిరపడిన విషయాన్ని హరీష్ రావు గుర్తు చేసుకోవాలన్నారు.ఎన్నికల అనంతరం వంద కోట్ల రూపాయలతో ట్రస్టు ఏర్పాటుచేసి సేవా కార్యక్రమాలు చేస్తానన్న వెంకటరాంరెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో తన ఆస్తులు వివరాలు ఎందుకు తక్కువగా చూపించారు అని ప్రశ్నించారు.సీనియర్ నాయకుడు ముత్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ మల్లన్న సాగర్ లో అక్రమంగా సంపాదించిన డబ్బుల్లతో ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారని మెదక్ ప్రజలు తగిన బుద్ధి చెప్తారన్నారు. పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలన మొత్తం అవినీతిమయంగా మారిందన్న విషయం ప్రతీ ఒక్కరికీ తెలుసని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం అధ్యక్షుడు బుర్ర రాజు గౌడ్,ఓబీసీ మోర్చా అధ్యక్షుడు తుమ్మల గణేష్,బీజేవైఎం ఉపాధ్యక్షుడు సంద రాజు, శ్రీను, శక్తి కేంద్ర ఇంచార్జ్ చిక్కుడు స్వామి స్వామి, కర్నాకర్, రాములు,కూర్మ గణేశ్, అల్వాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలలో యువత రాణించాలి

- **కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందడి చిదంబర్ రెడ్డి**
- **మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్**



**చిన్నంబావి ఏప్రిల్ 13 జనం సాక్షి.**

చిన్నంబావి మండల కేంద్రంలోని గూడెం గ్రామంలో శ్రీరామ నవమి పండుగ సందర్భంగా గూడెం ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ను చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందడి చిదంబర్ రెడ్డి మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ కలిసి ప్రారంభించారు. గూడెం ప్రీమియర్ లీగ్ కు మొదటి బహుమతిగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొత్త కళ్యాణ్ కుమార్ 20 వేల రూపాయలు, రెండవ బహుమతిగా మందడి చిదంబర్ రెడ్డి 10 వేల రూపాయలు టోర్నమెంట్ కు ఇచ్చి సహకరించారు. మందడి చిదంబర్ రెడ్డి మాట్లాడుతూ నేటి యువత తమకున్న సమయాన్ని క్రీడలలో మక్కువ పెంచుకొని రాణించి గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అదేవిధంగా యువత క్రీడలలో గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి వరకు ఎదగాలని యువతకు సూచించారు. అలాగే క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి స్నేహపూర్వకంగా ఆడుకోవాలని క్రీడల వల్ల యువత శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవుతారని ఇటువంటి క్రీడలు ఎల్లప్పుడూ నిర్వహించడానికి తన ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. అనంతరం క్రికెట్ పోటీలు ప్రారంభించిన మందడి చిదంబర్ రెడ్డి, చంద్రశేఖర్ యాదవ్, ఈదన్న యాదవ్ లకు కమిటీ నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, సీనియర్ నాయకులు ఈదన్న యాదవ్, గుడెం సుధాకర్ నాయుడు, కురుమయ్య, వెంకటేశ్వరరావు, మాజీ ఉప సర్పంచ్ గోపాల్, విజయ్, శివ, ప్రవీణ్ సాగర్, గూడెం గ్రామ ప్రజలు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌ను కలిసిన షేక్ అలీ

**శివ్వంపేట ఏప్రిల్ 13 (జనం సాక్షి):**

మండల కేంద్రమైన శివ్వంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువకిశోరం షేక్ అలీ శనివారం హైదరాబాద్ లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి, శాలువాతో ఘనంగా సీఎంను సత్కరించారు. తాను కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడని, గత శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం చిత్తశుద్ధితో పనిచేశానని, ప్రస్తుత పార్లమెంటు సార్వత్రిక ఎన్నికలలో కూడా పార్టీ అభ్యర్థి గెలుపు కోసం నిర్విరామ కృషి చేస్తున్నట్లు రేవంత్ రెడ్డికీ తెలియజేశారు. తనకు తగిన గుర్తింపు ఇవ్వాలని ముఖ్యమంత్రికి షేక్ అలీ మొరపెట్టుకున్నారు. చివరగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసి ఆలింగనం చేసుకున్నారు.






## బిజెపిలో చేరిన బిఆర్ఎస్ కార్యకర్తలు

**టేక్మాల్ ఏప్రిల్ 13 (జనం సాక్షి)**

టేక్మాల్ మండల పరిధిలోని పాల్వంచ గ్రామానికి చెందిన 20 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు బిజెపి పార్టీలో చేరారు. మండల పార్టీ అధ్యక్షుడు నవీన్ గుప్తా ఆధ్వర్యంలో జహీరాబాద్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి బిబి పటేల్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. యూత్ ప్రెసిడెంట్ శంకర్‌తో పాటు తలారి బేతయ్య, ధనంజయ,జగదీశ్వర్,తలారి దుర్గయ్య,ఈశ్వర్, కళాలి ప్రసాద్ గౌడ్ బిజెపిలో చేరారు వారితోపాటు మండల ప్రధాన కార్యదర్శి కుమ్మరి సిద్ధిరాములు ఉపాధ్యక్షులు వడ్డె రాములు, కోశాధికారి దుర్గాప్రసాద్, బీజేవైఎం పవన్, ఎస్టి మోర్చా ప్రెసిడెంట్ సేనాపతి ,జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లుపేట రాజు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీనల్ల పోచమ్మ అమ్మవారికి బోనాల ఊరేగింపు

**చిలప్ చేడ్ ఏప్రిల్ 13 (జనం సాక్షి)**

మండల పరిధిలోని జగ్గంపేట గ్రామంలో శనివారం నాడు గ్రామంలోని శ్రీనల్ల పోచమ్మ అమ్మవారికి ఒడిబియ్యం పోసి అనంతరం శివసత్తుల ఆటపాటలతో ప్రజలు అమ్మవారికి బోనాలను సమర్పించి అగ్నిగుండాలని ఏర్పాటు చేసుకున్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా గ్రామంలోని భక్తులు, ప్రజలు గ్రామస్తులు, యువకులు ఆటపాటలతో భారీ ఎత్తున పాల్గొని అమ్మవారికి మొక్కులను సమర్పించారు.




## ప్రజలు తిరస్కరిస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీని రద్దు చేయాలి

**తిప్పారపు శ్రీనివాస్**

**బెజ్జంకి, ఏప్రిల్ 13,(జనం సాక్షి):**

మండల కేంద్రంలో గుగ్గిళ్ళ,నరసింహులపల్లి,తిమ్మయ్యపల్లి ప్రజలకు,పంట పొలాలకు నష్టం కలిగించే ఇథనాల్ ఫ్యాక్టరీనీ వెంటనే రద్దు చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తిప్పారాపు శ్రీనివాస్ అన్నారు. శ్రీనివాస్ మాట్లాడుతూ పోలీసుల పహారా మధ్య పరిశ్రమను ఏర్పాటు చేయాలని చూస్తున్న యాజమాన్యం వెంటనే పనులను ఆపాలని ప్రజలు తిరస్కరిస్తున్నటువంటి ఇథనాల్ ఫ్యాక్టరీని మండలంలో నిర్మించరాదని ప్రజల పక్షానా సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు బొమ్మిడి సాయిక్రిష్ణ, సంఘ ఎల్లయ్య, బొనగిరి దుర్గయ్య పాల్గొన్నారు.